# Completed training for Non-teaching staff at Dravidian University

తేది: 25.01.2020

ద్రావిడ విశ్వవిద్యాలయంలోని పొరుగు సేవల ఉద్యోగులకు వారం రోజుల పాటు కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులు ద్రావిడవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య జి. లోకనాథరెడ్డి, కులసచివులు ఆచార్య టి. అనురాధల గారి ఆదేశాల మేరకు కంప్యూటర్ సైన్స్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. వర్శిటీలో వారం రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా తరగతుల్లో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. కిరణ్ కుమార్‌తో పాటు అధ్యాపకులు మాధురి ప్రియదర్శిని, రమ్య చిత్ర, హరిప్రసాద్, జయమూర్తిలు పర్యవేక్షణలో కంప్యూటర్ పరిజ్ఞానానికి సంబంధించి బేసిక్ ఎమ్మెస్ ఆఫీస్ ప్రోగ్రామ్‌లపై పొరుగు సేవల బోధనేతర సిబ్బందికి విపులంగా వివరించడం జరిగింది. ఈ శిక్షణా తరగతుల ద్వారా కంప్యూటర్ పరిజ్ఞానంపై తెలియని విషయాలను తెలుసుకోవడం జరిగిందని వర్శిటీ పొరుగు సేవల బోధనేతర సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

